## మినీకథ

# యాక్సిడెంట్

-కయిపు ఆదిశేషు



గార్డెన్‌లోని వాలుకుర్చీలో కూర్చుని వీక్లీ తిరగేస్తున్నాడు పరంధామయ్య.

అంతలో పక్కింటి వెంకట్రామయ్య వచ్చారు.

యిద్దరూ కబుర్లలోకి దిగారు.

ప్రతిరోజూ సాయంత్రం అయిదు గంటలకు యిద్దరూ అలా గార్డెన్‌లో కూర్చుని పిచ్చాపాటీ మాట్లాడుకోవటం మామూలే.

మరో పది నిముషాల్లో రెండు కాఫీలతో ప్రత్యక్షమయాడు నౌకరు రంగయ్య.

కాఫీ కప్పులు టీపాయ్ మీద పెడుతూ. "ప్రక్కవీధిలో యాక్సిడెంట్ జరిగిందట బాబుగోరూ!" అన్నాడు రంగయ్య.

"యాక్సిడెంటా...! యేం జరిగింది..?" ఆతృతగా అడిగాడు వెంకట్రామయ్య.

"మోటార్ సైకిల్ ఓ పదేళ్ళ పాపను కొట్టేసిందట బాబూ! పాపను హాస్పిటల్‌కు తీసుకుపోయారట. మంచి దెబ్బంట. బతికేది కట్టమంటున్నారు...."

"అయ్యో! పాపం..!" బాధగా అన్నాడు వెంకట్రామయ్య.

పరంధామయ్య మౌనంగా వింటూ వుండిపోయాడు.

"అదేంటి పరంధామయ్యగారూ! అవతల యాక్సిడెంట్ అని చెపుతున్నా. మౌనంగా వింటున్నారు. పాపం ...! ఆ పాపకు సానుభూతయినా తెలియజేయకుండా...."

"చెప్పకు వెంకట్రామయ్యా ....! యిలాంటి యాక్సిడెంట్ మాటలు వింటూ వుంటే నాకు మాటలే రావు. అయినా మోటార్ సైకిళ్ళు. కార్లు నడిపేవాళ్ళు కాస్త ముందు చూసుకొని. నిదానంగా పోతే వాళ్ళ తాత సొమ్ము యేం పోతుందో....? అలా ఒళ్ళు తెలీకుండా నడిపేవాళ్ళంటే నాకు ఒళ్ళు మంట...." ఆవేశపడిపోతున్నాడు పరంధామయ్య.

"నిజమే పరంధామయ్యగారూ! యీ యాక్సిడెంట్లు యెక్కువగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే వారి వల్లనే జరుగుతుంటాయి. ఇలాంటివారికి సాధారణమైన శిక్షలు చాలవు...."

"అవును వెంకట్రామయ్యా! సామాన్య శిక్షలు చాలవు. వీరి నిర్లక్ష్యానికి యెవరో దారినపోయే అభాగ్యులు గురవుతుంటారు. ఇలా రాష్ డ్రైవింగ్ చేసేవారికి-యెలాంటి శిక్షలు విధించాలో....మన న్యాయశాఖ ఒకసారి పరిశీలన జరిపితే బావుణ్ణు...."

"బాబుగారూ! తమకి ఫోనొచ్చింది" రంగయ్య వచ్చి చెప్పాడు.

లేచి యింట్లోకి నడిచాడు పరంధామయ్య.

అవతల నుంచి విన్పించే మాటలు విని. నోట మాట రాలేదు.

ఒక నిముషం అలాగే నిశ్చేష్టుడై. మరో నెంబర్‌కి డయలింగ్ చేసి "హలో! .... యెవరూ....లాయర్ ఫణిభూషణేనా? నేను పరంధామయ్యను మాట్లాడుతున్నాను. మా రెండో అబ్బాయి సురేష్ యింతకుక్రితమే ఒక పాపను యాక్సిడెంట్ చేశాడు. పోలీస్ స్టేషన్‌లో వున్నాడు. వెంటనే బెయిల్ ఏర్పాట్లు....అవీ చూడు. వెంటనే వచ్చేస్తున్నా...." ఫోన్ క్రెడిల్ చేసి. గబగబా వెలుపలకు వచ్చి కారు స్టార్టుచేశాడు.

మరో నిముషంలో కారు మెయిన్ గేటు దాటి రోడ్డెక్కింది.

---

మలుపు తిరగగానే ఆర్ అండ్ బి ఆఫీస్. ఒకవంక రామాలయం. మరికొంచెం ముందుకు పోతే చెక్‌పోస్టు. ఎర్త్ డాం అక్కడ ఆసాంతమవుతుంది.

ఇంకా ముందుకుపోతే రోడ్డుకు ఒకవంక యి.యి క్వార్టర్స్! వాటి ఎదురుగా లేక్‌వ్యూ గెస్ట్ హౌస ఎత్తయిన వృక్షాల మధ్య ఒదిగిపోయి కన్పిస్తుంది. అక్కడ నించి విశాలమయిన. నీలినీలి కృష్ణా జలధారలతో నిండిపోయిన సాగరం. ఎత్తయిన అలలు వచ్చి రాళ్ళను ఢీకొంటున్నాయి. జలసాగరం మీద చీకటి గుంపులు గుంపులుగా తచ్చాడుతోంది. ఒక వంక డాం మీది పాలకాంతులు. మిగిలిన అన్ని వంకలా జల సాగరం మీద చీకటి రాకాసి! కనుచూపు మేర జలరాపి! దాన్ని చుట్టివున్న ఎత్తయిన కొండలు!

లేక్‌వ్యూ గెస్ట్ హౌస దగ్గర మరో మలుపు. అక్కడ ఇంకా ముందుకు పోతే ఒక వంక రిజర్వాయర్. మరొక వంక ఫిల్టర్ హౌస్. ఆ తరువాత రోడ్డు చిట్టడివిలోకి చొచ్చుకుపోతుంది.

చేయవలసిన కార్యక్రమం గురించి ఒక విస్పష్టమయిన అవగాహన లేకపోయినా ఇంకా ముందుకు పోతున్నాడు జయకృష్ణ. అలా కొన్ని కిలోమీటర్లు నడిస్తే కాని పురాతన కళా సంపద అయిన కార్తికేయ. నారదీశ్వరస్వామి ఆలయాలున్న అనుపులు రావు.

అక్కడే ప్రాచీన విశ్వ విద్యాలయం తాలూకు శిథిలావశేషాలు ఉన్నాయి. నిర్జనమయిన రోడ్డుమీద ఆలోచనల తరంగాల మీద తేలిపోతూ నడుస్తున్నాడతడు.

అలా ఎంతసేపు నడవాలో! ఎక్కడికి పోవాలో! ఒక లక్ష్యం లేదు. ప్రొఫెసర్ శ్రద్ధాదేవి అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి తిరిగి జ్యోతిని ఆమెకు అప్పగించాలన్న లక్ష్యం అతనిది. ఆ పని చేయలేకపోవటం అతని ఆత్మలోకంలో గొప్ప తుఫాను రేపింది.

పట్టుదల పెరిగింది. పిడికిళ్ళు బిగుసుకుంటున్నాయి. మరికొంత ముందుకు పోయాక ఒక కారు అమిత వేగంతో అతని ప్రక్కనించి దూసుకుపోయింది. అనుపుల వైపుగా పోతోంది కారు.

అతడు నిర్విణ్ణుడయినాడు.

ఆ కారు కొంత ముందుకు పోయాక పెద్ద జర్క్ యిచ్చి ఆగిపోయింది. జయకృష్ణ ముందుకు పోయేందుకు సంశ